# మా సుందరమ్మక్క


శ్రీ మధురాంతకం రాజారాం

ఉగాదికి పుట్టింటికి వచ్చిన మా అత్తయ్యను రైలెక్కించేసి ఇంటికి తిరిగి వచ్చేసరికి సరిగ్గా తొమ్మిది గంటలయింది. తొమ్మిదిగంట లయినందుకు గుర్తు చర్చి బెల్ టాంగుటాంగుమని మ్రోగడం ఒకటి, పార్కులోనుంచీ సైరన్ మ్రోత రెండు నిముసాలపాటు కర్ణకఠోరంగా వినరావడం రెండు. రాత్రి తొలిజాము గడచిపోయినా నానాగల్లంతులతో ఇంకా అలజడినే కొనసాగిస్తున్న పురజనులపైన కాలపురుషునికి కోపం వచ్చి "ఇంతవరకూ చేసిన గోల చాలు, ఇకనైనా పడుకోండర్రా" అని అరుస్తున్నట్టుంది ఈ సైరన్ మ్రోత అనుకొని, ఇంతటి అద్భుతమైన ఛలోక్తిని ఊహింపగలిగినందుకు నన్ను నేనే అభినందించుకుంటూ, వీధి మెట్లెక్కి తలుపు తట్టబోయి, మా పొరుగింటి మోహనరావు బావ ఎప్పుడూ లేనిది, వీధి అరుగుపై పండుకొని వుండడం చూచి ఒక క్షణంపాటు నిర్ఘాంతపడి అలానే నిలచిపోయాను. నిర్ఘాంతపోవడానికి కారణం జరుగుతున్నది పండు చలికాలం కావడం ఒకటి, భార్య ఆయన్ను వియోగాంబుధిలో ముంచి పుట్టింటికి కాకు సరికదా, పొరుగింటికైనా పోకుండా ఇంట్లోనే వుండడం రెండు ఆమె ఇంట్లో వున్నందుకు నిదర్శనం రేడియోలో 'శ్రోతలు కోరిన పాటలు' వినవస్తుండడం ఒకటి, వరండానుంచీ వంటగదివరకూ లైట్లు ధగద్ధగాయమానంగా వెలుగుతుండడం రెండు. చలికాలపు రాత్రిలో, నులివెచ్చని పానుపుమీద పడుకొని, తులలేని సౌఖ్యం అనుభవించడానికి బోలెడంత అవకాశమున్నా, పాపం ఈ మానవుడీ అరుగుమీద పడుకున్నాడేమా అనుకొని దగ్గరికివెళ్ళి 'బావా' అని పలకరించాను. ఆయన పలకపోతే పోనీ, నావైపైనా చూడకుండా బాహ్యప్రపంచంతో ఏమాత్రమూ సంబంధం లేని మహాయోగిలా తీక్ష్ణదృక్కులతో గగనాన్ని పరిశీలించడంలో నిమగ్నమై వున్నాడు. ఈ ఖగోళశాస్త్ర జిజ్ఞాస హఠాత్తుగా ఈయనకెందుకు కలిగిందో అర్థంగాక "ఏం బావా! చలికి గజగజ వణకుతూ ఇక్కడ పడుకున్నావ్" అన్నాను. "ఇంట్లోకంటే ఇక్కడే బాగుంది. ఆ మాటకు వస్తే ఈ అరుగుమీదకంటే జనసంచారమే లేని ఒక అడివికి వెళ్ళిపోతే మరీ బాగుంటుంది" అన్నాడు మోహనరావు బావ ఏ నక్షత్రంపైనో కేంద్రీకృతమైవున్న తన దృష్టిని చెదరిపోనీకుండా! "నూటికీ, కోటికి విలువైనమాట చెప్పావు బావా! ఐతే ఈ మాట ముక్తసంగులైన మునులు చెప్పవలసింది. నువ్వు చెప్పవలసింది కాదు"అంటూ నేను మా ఇంట్లోకి వెళ్ళిపోయాను.

భోంచేస్తుండగా మాఅమ్మద్వారా అసలు విషయం బైటపడింది. మోహనరావు కెందుకోగానీ భార్యపైన కోపం వచ్చిందట! పనికిరాని పిచ్చిపుల్లయ్యకు కూడా భార్యమీద కోపం రావడం సహజమైనప్పుడు నెలకు రెండువందల రూపాయలు సంపాదించే మోహనరావు విషయంలో ఇదేమీ వింతకాదు. ఐతే మోహనరావుకు కోపం వచ్చినప్పుడు చూచీ చూడనట్టు ఊరుకునే స్వభావం కలదికాదు సుందరమ్మ. తల్లిదండ్రులకు ఒకే కుమార్తె కావడంచేత ఆమె బాల్యంలో అల్లారుముద్దుగా పెరిగింది. అందువల్ల ఆమెలో స్వాతిశయం బాగా వేరూనుకొని నిలిచిపోయింది. ఇందుకుతోడు ఆమె తనను గొప్ప అందగత్తెగా భావిస్తుంది. ఈ అందాన్ని గురించి ఈ విశాల ప్రపంచంలో ఏ ఇద్దరికీ ఒకే అభిప్రాయముంటూ లేనప్పుడు, నేనామెను రూపవతి అంటే చాలామందికి కోపం రావచ్చు. కాగా పోగా ఒరులకు కోపం రావచ్చునని కూడా జంకకుండా నేను చెప్పగలమాట ఒక్కటే ఒక్కటి. పెదవులపైన చిరునవ్వు విరిసినప్పుడు మాత్రం ఆమె ఎంతసేపైనా చూస్తూవుండిపోదామా అనిపిస్తుంది. కానీ ఆమె హృదంతరాళంనుంచీ లేతనవ్వు పెల్లుబకడం చాలా అరుదు. అంటే ఆమె సామాన్యంగా నవ్వదని కాదు, నిజ చెప్పాలంటే ఆమె ఇంతమాటకు, అంత మాటకు కూడా విరగబడి నవ్వేస్తుంది. ఐతే పకపకా నవ్వుతున్నప్పుడు మాత్రం ఆమె ముఖాన్ని చూడకుండా తలవంచుకొని కూచోవడమే హాయి!

భోంచేసిన తర్వాత ఒకసారి పక్కింటికి వెళ్లి భార్యాభర్తలకు రాజీ కుదిర్చి వద్దామా అన్న ఆలోచన కల్గింది. కొంపదీసి వాళ్లిద్దరిమధ్య కలిగింది ప్రణయకలహమైవుంటే అది వాళ్లల్లోనే చల్లారడం మంచిదనుకొని, తాత్కాలికంగా ఆ విషయం మరచిపోయి నిద్రపోయాను. ఉన్నట్టుండి వేకువజామప్పుడు మెలకువ వచ్చింది. లేచి పడకపై కూచొని ఈ వేళ కాని వేళలో మనకెందుకు మెలకువ వచ్చిందబ్బా అన్న ఆలోచనలో పడ్డాను. అంతకుముందు ఎన్నిసార్లు పిలిచిందోగానీ, ఈసారి మాత్రం మా అమ్మ కొంచెం బిగ్గరగా కేక వేసింది. "ఒరే నాయనా కొంచెం లేవరా బాబూ!" అని. 'ఏమమ్మా' అన్నాను, 'పాపం, ఆ అమ్మాయి ఎందుకో ఏడుస్తున్నట్టుందిరా' అంది. చెవులు నిక్కించి ఆలకించాను. అంత చలిలో కూడా కాలవలో స్నానం చేసివచ్చి మాఘపురాణం చదువుకునే మా సుందరమ్మక్క, పురాణపఠనానంతరం కుమార్తెను నిద్రలేపేందుకు మేలుకొలుపులు పాడే మా పొరుగింటి ఇల్లాలు గొంతెత్తి ఏడుస్తున్నది. ఆమె నీలాటి శోకసాగరంలో ముంచిన మోహనరావు క్షంతవ్యుడు కాదు, కాడు అనుకుంటూ లేచాను.

తలుపుతీసుకొని బయటకువచ్చి పక్కింటి అరుగువైపు చూచాను. అది శూన్యంగా వుంది. కొన్నిగంటల్క్రితం, కాంతారంలో జీవితశేషాన్ని గడపదలచుకొన్న మహావిరాగి మోహనరావుగారు అప్పుడే తమ మహదాశయానికి మంగళంపాడి లోపలికి వెళ్లిపోయారేమా అనుకొంటూ పక్కింటి తలుపు తట్టాను. అది గబాలున తెరచుకొన్నది. ఆలుమగలు కలహాల్లోపడి, కవాటబంధనాన్నే మరచిపోయినందుకు ఆశ్చర్యపడుతూ లోపలికి వెళ్ళాను. హాలుకు



"సుందరమ్మక్క రిబ్బన్లను, బెలూన్లను, రోజాపువ్వుల్ని చూచి విస్తుపోయినా
నే నక్కడ ఉండడం మూలాన కూతురితో మాట్లాడలేకపోయినది."

ముందుగదిలో పందిరి మంచంపైన పరుపు పరచబడివుంది. ఐతే నే ననుకొన్నట్లుగా ఆపడకపైన మోహనరావు లేడు!

ఒక వేళ, "ఇదేం అవాంతరంరా బాబూ;
కలకంఠికంట కన్నీరొలికిన సిరి ఇంట నుంచె నొల్లదుగదా!" అని తన మతిని మందలించుకొని భార్య దగ్గర్నే కూచొని ఆమెను సముదాయిస్తున్నాడేమో ననుకొంటూ హాల్లో ప్రవేశించాను. అనసూయ నిద్రపోతోంది. సుందరమ్మక్క మాత్రం ఈజీచేర్లో పండుకొని, దుప్పటిని నిలువెల్లా కప్పుకొని వెక్కి వెక్కి ఏడుస్తోంది.

"ఇదంతా ఏమిటక్కయ్యా? బావేడీ?" అన్నాను. ఆమె ముసుగు తీసి నాకేసి చూచింది. కొండంత దైన్యావస్థను కనులలో లీనం చేసుకొన్న ఆ చూపులు మోహనరావు చేసిన పనిని చెప్పకనే చెప్పేశాయ్.

నిజం చెబుతున్నాను, నాకు కోపం వచ్చింది చరాలున! భార్యాభర్తలమధ్య కోపాలు, తాపాలు రావడం ఏమంత విడ్డూరమా? ఐతేఅవి వచ్చినంత మాత్రాన భార్యను ఏకాకిగా ఇంట్లో దిగవిడిచి భర్త రాత్రికి రాత్రే ఎక్కడికైనా పలాయనం చిత్తగిస్తే ఒంటరిగా ఆమెగతి ఏంకాను? చిన్నారిపాపాయిల చిరునవ్వుతోనూ, ఎప్పుడో ఒకప్పుడు ముఖం ముడుచుకొన్నా మిగతా సమయాల్లో తనను ఆనందపారావారంలో ముంచితేల్చే సహధర్మిణి అనురాగంతోనూ పునీతమైన గృహమే స్వర్గసీమ అని మహామహా మనీషులే ఏకకంఠంతో ఉద్ఘోషిస్తుండగా మా సుందరమ్మక్క హృదయంలో ఆ వేదన రగుల్కొల్పి చిలిపితనాల చిట్టిపాప అనసూయను విడిచిపెట్టి, గహనానికి కాకపోయినా గృహాన్ని వదలి మరెక్కడికో వెళ్ళిపోవడానికి ఈ మోహనరావేమైనా గౌతమ బుద్ధుడా? "కాదు. ఇతడు గౌతమ బుద్ధుడూ కాదు! ఇది మహాభినిష్క్రమణమూ కాదు!!" అని నాలోనేనే ఒక నిర్ణయానికి వచ్చాను.

ఈ ఆలోచనా పరంపర నాలో చెలరేగుతున్నప్పుడు తలవంచుకొని నేలను చూస్తూవుండిన నేను మోహనరావు బావను బుద్ధభగవానునితో పోల్చుతున్నప్పుడు మాత్రం తటాలున తలఎత్తి సుందరమ్మక్కను చూచి "హేభగవాన్! ప్రపంచచరిత్రలో ఒక యశోధర విషాద జీవితగాథను చదువుకోడానికే మాగుండెలు బ్రద్ధలైపోతున్నాయ్. మా అక్కయ్యను రెండవ యశోధరగా జేశావంటే, రెండు వందలకోట్ల మానవులం మేమందరమూ ఒక్కుమ్మడిగా నిన్ను పాషాణహృదయుణ్ణిగా భావించేస్తాం. కర్మ గిర్మ అని తరువాత నువ్వెంత సర్ది చెప్పినా లాభముండదు. ఈ దెబ్బతో మేమందరమూ నాస్తికులమైపోయే అవకాశం కూడా ఎంతో వుంది. జాగ్రత్త సుమా జాగ్రత్త!"

# ★ మా సుందరమ్మక్క ★

అని జగన్నేతను లోలోపలనే ఒకసారి దుందలించాను.

"కూచో తమ్ముడూ" అన్నది సుందరమ్మక్క. "ఐతే ఇంతకూ ఏమంత అపరాధం జరిగిపోయిందక్కయ్యా ఆ మహానుభావుడు వెళ్ళిపోవడం?" అంటూ కూచోన్నాను. ఆమె ఒక గంటసేపు చెప్పగా చెప్పగా కట్టకడకు తేలిన సారాంశం ఇది: పెండ్లైన కొత్తలోనే ఆమె భర్త ఆమెను 'చాలా ఇదిగానే' చూచుకొనేవాడట! తరువాత రానురానూ అతనికి ఆమెను చూస్తేనే ఒళ్ళు మండుతున్నదట! ఆ మండటంకూడా ఆరు నెలలనుంచీ మరీ విశేషమైపోయి, ఇంతింత వటుడు అంతంతై బ్రహ్మాండాన్నే ఆవరించుకొన్నట్టు ఈ నాటికి పరిపూర్ణాకృతి దాల్చిందట! వెళ్ళిపోయాడట!

"ఇదంతా వట్టి బెదిరింపులే అక్కయ్యా! ఇంతమాత్రానికే ఏడుస్తూ కూచున్నావు నువ్వు! సెకండు షో సినిమాకు వెళ్లి వుంటాడు. అక్కడెవడైనా ఫ్రెండు కనపడివుంటే వాడితో కూడా వెళ్లి పడుకొని వుంటాడు. తెల్లవారి ఎనిమిది గంటలయ్యేసరికి అతడింటికి పరుగెత్తుకొని రాకపోతే నేను చెవిగోసుకుంటాను" అని సుందరమ్మక్కకు ధైర్యం చెప్పి, అనసూయకు చక్కలిగింతలు పెట్టి, వాళ్ళమ్మకు బదులు నేనే మేలుకొలుపులు పాడి అది లేచి నిద్రాభంగానికి కోప్పడి దురుసుగా నాలుగు మాటలు వడ్డించగా వాటిని ఆనందంతో స్వీకరించి "మళ్ళీ వస్తా నక్కా" అని మా యింటికి వచ్చేశాను.

ఐతే నేనన్నట్టు మోహనరావు ఎనిమిది గంటలకు రాలేదు! నిలిచిపోకుండా సక్రమంగా తిరుగుతున్న అన్ని గడియారాల్లోనూ చిన్నముల్లు ఎనిమిది దగ్గరకు ఎనిమిది సార్లు వచ్చి వెళ్లిపోయినా మోహనరావు రాలేదు! ఈ నాలుగు రోజులు సుందరమ్మక్కకు నాలుగు యుగాల్లా కనపడ్డాయి. ఐదవరోజు ఉదయాన అనసూయ వచ్చి 'మా అమ్మ నిన్ను రమ్మంటోంది బావా' అన్నది. వెళ్లాను. సుందరమ్మక్క ఉండి ఉండి కడకేలాగో ఒక లాగు తెగువ తెచ్చుకొని 'ఒకసారి ఆఫీసుకు వెళ్లిరా తమ్ముడూ' అన్నది. "ఆఫీసుకువెళ్లి అతణ్ణి పిలిస్తే మనం తట మనమే ఓడిపోయినట్టవుతుం దక్కయ్యా! అతడీలా ఎన్నిరోజులు ఇల్లు విడిచి వుండగలడనుకుంటున్నావు? బహుశా ఈవేళకే తలబట్టగట్టి వుంటుంది" అని నేనంటూ వుండగానే సుందరమ్మక్క నా మాటలామెకు నచ్చకపోవడంవల్ల కాబోలు విసరుగా లోపలికి వెళ్ళిపోయింది. ఇక ఆఫీసుకు వెళ్ళకా తప్పదు, అతణ్ణి బ్రతిమిలాడకా తప్పదు అని నేనొక నిట్టూర్పు విడిచాను.

ఆ సాయంత్రం స్కూలు వదలిన తర్వాత మోహనరావుగారు ఉద్యోగం వెలిగించే ఆఫీసుకు వెళ్లి అతని కుర్చీ ఖాళీగా వుండడం చూచి దిగాలుపడి ప్రక్కకుర్చీలో కూచొని ఏదో వ్రాసుకొంటున్న క్లర్కును "మోహనరావుగారెక్కడండీ?" అని అడిగాను. నేను లోపలికి వచ్చిన సవ్వడినైనా గమనించకుండావుండిన ఆ గుమాస్తా నా ప్రశ్న చెవినిబడగానే ఇంటి పైకప్పునుంచీ తేలో, పామో తనపై పడ్డంత ఖంగారుతో తల ఎత్తి నాకేసి చూసి 'ఏమిటీ, ఏమిటీ' అని మళ్ళీ తన పనిలోనే లీనమైపోయాడు. ఎడమచేత్తో మాటిమాటికీ క్రాపింగును చెరుపుకుంటూ, ముద్దలు ముద్దలుగా పడుతున్న ఇంకును ఒత్తడానికోసం తన ఎదుట పడివున్న కాగితాల గుట్టను తల్లక్రిందులు జేసి బ్లాటింగుపేపరు దొరక్క నిరాశా నిస్పృహలతో అలమటించిపోతున్న అతన్ని చూచేసరికి (పాపం శమించుగాక!) నాలో ఒక విపరీతపు టూహ పుట్టింది. ఒక లక్షాధికారి ఉన్నాడనుకొందాం. ఇంకొక ఐదు నిముషాల్లో తన గుండె ఖచ్చితంగా ఆగిపోతుందనీ, అందుకేమీ సందేహం లేదనీ తెలియగానే అతి సమీపంలోవున్న మృత్యువుకు భయపడినా దుఃఖించడానికి తీరికలేకుండా అతడెంత తొందరగా తన వీలునామాను వ్రాయగలడో ఊహించుకొన్నవారికి ఈ గుమాస్తా ఎంతటి గందరగోళంలో వున్నాడో అర్థం కాగలదు. అంత తీవ్రంగా ఏదో వ్రాసి పారేస్తున్న అతన్ని మీ మనోనేత్రాలకు ప్రత్యక్షం చేయాలన్న సదుద్దేశంతో నేనీవిపరీతపు ఉపమానాన్ని చెప్పినందుకు క్షంతవ్యుణ్ణి. వ్యక్తిగతంగా అతనిపై నాకేమీ పగలేదు. అసలు అతడెవరో కూడా నాకు తెలియదు. ఇంతలో నా అదృష్టవశాత్తు అక్కడికొక జవాను వచ్చాడు. అతన్నడగ్గా తెలిసింది మోహనరావుగారు రెండువారాల సెలవులో వున్నారని!

ఆఫీసు మెట్లు దిగుతూ, ఈ దుర్వార్తమానాన్ని సుందరమ్మక్కకు చెప్పకుండా వీలైనంతవరకూ కాలహరణం చేయడం మంచిదనుకొని ఎనిమిది గంటలవరకూ రీడింగురూములో వుండి, తొమ్మిదిన్నరవరకూ వీధుల్లో తిరిగి, ఇంటికి వెళ్ళి ఐదు నిముషాల్లో భోంచేసి మా అమ్మతో చెప్పి పరిమళాటాకీసులో 'పరదేశి'ని చూడ్డానికి వెళ్ళాను. హాలు చేరుకునేసరికి న్యూస్ రీలు ప్రారంభమైంది. చెవులు మాటల్నీ, పాటల్నీ వింటూనేవున్నా, కండ్లు తెరపైన బొమ్మల్ని చూస్తూనేవున్నా మనసు మాత్రం మోహనరావును వెంటాడుతోంది. అతడెక్కడికి పోయినట్టు? ఎప్పుడు వస్తాడు? కొంపతీసి ఇక రానే రాడా? రాకపోతే సుందరమ్మక్క గతి ఏమిటి?...

ఇంటర్వెల్లో దీపాలు వెలగ్గానే, అప్పటికప్పుడే నా తలపైన కూచుంటున్న [illegible] దేవిని మరికొంతసేపు దూరంగా నంపాలనుకొని తాంబూల సేవకోసం [illegible] స్టాల్ వైపు వెళ్తూ, ఫస్టుక్లాసు టిక్కెట్లవాళ్ళు కూచొనే సోఫాలవైపు చూడ్డం తటస్థించి వాటిలో ఒకదాన్లో ఆదిశేషునిపైన శ్రీమన్నారాయణమూర్తిలా పవ్వళించివున్న మోహనరావుగారిని చూచి నోట మాటరాక నిశ్చేష్టుడినై నిలిచిపోయాను. అతడు నన్ను చూడ్డంలేదు. సిగరెట్టు పొగతో నృత్యాలు చేయిస్తూ నాబోటి అజ్ఞాని ఇది అది అని చెప్పలేని అనిర్వచనీయానందంలో దేన్లోనో లీనమైవున్నాడు! నేను తలుపుదాకా వెళ్ళి 'ఏమండోయ్' అని పిలిచాను. అతడు నన్ను చూచి ఉలిక్కిపడి, మళ్ళీ అంతలోనే తమాయించుకొని అన్నెమూ పున్నెమూ ఎరుగని అమాయకుడులా "ఏమిట్రా" అన్నాడు నెమ్మదిగా! "కొంచెం దయచేసి ఇక్కడికి వస్తారా?" అన్నాను. అతడు తక్షణం పైకిలేచి గడపదగ్గరికి వచ్చి 'అబ్బబ్బ, ఎంత చలిగా వుందిరా' అన్నాడు, అంత చలిగా వుండడానికి నేనే

బిచ్చగాడు: అమ్మా! కాస్త పరమాన్నం వుంటే పోయించండి అమ్మా!

ఇల్లాలు: ఏం? పరమాన్నం ఎందుకూ?

బిచ్చగాడు: మామూలు రోజైతే అదే చాలు ననుకోండి. కానీ యీ వేళ నా పుట్టిం రోజు పండుగ అండీ అమ్మా!


కారణమైనట్టు! అందు కేమనాలో నాకు తోచలేదు. తరువాత అతడు 'టీ త్రాగేసి వద్దాంరా' అని ముందు నడిచాడు. అతడు కనపడితే నిలువునా నీరైపోయేట్టు దబాయించా లనుకున్నాను నేను, కానీ కనపడేసరికి మాట నోటిని పెకలించుకొని బయటకు రావడంలేదు. టీ త్రాగడం ముగించి మళ్లీ అతడే మాట్లాడించాడు 'మీ అక్కయ్య ఏలావుందిరా' అని.

ఇంతసేపటికి దొరికిందిరా అవకాశం అనుకొని "ఏం? ఆమె విరహవేదనతో కృంగి కృశించిపోతోందనుకుంటున్నావా? అదంతా ఏమీలేదు. హాయిగా వుంది. ఆనందంగా వుంది" అనేశాను. మోహనరావు పగలబడి నవ్వి "అంతకోపం వస్తుందేమిట్రా నీకు? ఒకవేళ ఆమె విరహవేదనా దోదూయమాన మానసయై బాధపడుతుంటే పూర్వ మెప్పుడో ఒక యక్షుడు మేఘంతో చెప్పిపంపినట్టు నేను నీద్వారా మీ అక్కయ్యకు పంపించాలనుకుంటున్నాను ఒక సందేశం" అన్నాడు. "నీ సందేశాలు, గిందేశాలు అనవసరం. ఆమె రేపో ఎల్లుండో పుట్టింటికి వెళ్లిపోవా లనుకుంటున్నది" అన్నాను. "అలా అనుకుంటున్నదని నీకేలా తెలుసు?" అన్నా డతడు. "ఆమే నాతో అన్నది" అన్నాను. "అంటుంది గానీ వెళ్ళదు" అని మళ్ళీ షో ప్రారంభం కావడంచేత మోహనరావు విస నడిచిపోయాడు థియేటర్ వైపు.

నిమా చూస్తున్నానుగానీ ఈసారి నాకు లు కూడా వినపడ్డంలేదు. 'అంటుంది కానీ వెళ్ళదు' అన్న మోహనరావు మాటే నా చెవుల్లో మార్మ్రోగుతోంది. మేరువు తలక్రిందైనా తనమాటకు తిరుగులేనంత ధీమా వున్నదా మాటలో. తాను పంపకపోయినట్టయితే - తన భార్య పుట్టింటికైనా పోలేని అసమర్థురాలని ఈ పెద్దమనిషి ఉద్దేశం? సినిమా ఐపోగానే అతడు బుద్ధి తెచ్చుకొని నాతో కూడా ఇంటికివస్తే సరేసరి, లేకుంటే ఏలాగైనాసరే సుందరమ్మక్కను పుట్టింటికి పంపేయాలని నేను దృఢ నిశ్చయం చేసుకున్నాను.

ఆరాత్రి నాతల్లో రైళ్ళు పరుగెత్తినాయ్. సుందరమ్మక్క తాను పుట్టింటికి వెళ్లిపోదలచుకున్నట్టు నాతో చెప్పలేదనుకోండి. అది నేను స్వయంగా కల్పించి చెప్పిన మాటే. ఐతేమాత్రం? తానుభార్యమీద చూపుతున్న నిరాదరణకు కినుక వహించి ఆమె పుట్టింటికి వెళ్లిపోబోతుందని తెలిసినప్పుడు, ఇసుమంత గాబరా ఐనా పడకపోవడం అలావుండగా, షో ఐపోయేంతవరకూ హాల్లో కూచుంటే తరువాత నన్ను వదిలించుకోవడం తనతరం కాదనుకొని షో జరుగుతూండగానే పలాయనం చిత్తగించిన మోహనరావును ఏంచేస్తే తీరుతుంది? తర తరాలుగా పురుషుడు స్త్రీపైన చూపుతున్న నిరాదరణకు, నిర్లక్ష్యానికి ఈ మోహనరావు చెయిదం ప్రత్యక్ష నిదర్శనం కాదా? ఇతనికి ఒక గుణపాఠం నేర్పాలి, నేర్పి తీరాలి అని నా అంతరాత్మ ఘోషించింది.

మరునాడు భళ్ళున తెల్లవారకముందే పక్కింటికి వెళ్ళాను. సుందరమ్మక్క హాల్లో స్తంభానికానుకొని అవనతముఖియై కూచొనివుంది. ఆమెను చూస్తుంటే అశోకవృక్షంక్రింద సీతాదేవిని చూచినట్టుంది! ఖయస్‌ను వదలిపోతున్న లైలాను చూచినట్టుంది! నన్ను చూడగానే ఆమె నాకోసమే ఎదురుచూస్తున్నదానిలా 'రా తమ్ముడూ! కూచో,' అన్నది. నేను ఈ జీచేర్‌పై కూచుంటూ "నిన్న ఆఫీసుకు వెళ్ళా నక్కయ్యా!" అన్నాను. గొంతుక



## ★ మా సుందరమ్మక్క ★

కడబడుతుండగా "పిలుచుక రాలేక వుండి వుంటే పిలవడమే కొదక్క యిస్త్రీ పోయావా" అన్నదామె. "అతడక్కడ బరబరా ఈడ్చుకొనివచ్చి నీముందరతోసి వుంచేవాణ్ణి! ఆఫీసుకు ఒక నెల సెలవు పెట్టేశాట్ట! ఎంతో వాకబు చేశానుగానీ అతడెక్కడికి వెళ్ళాడో తెలియలేదు" అన్నాను. ఈ వార్తను వినగానే ఆమె

(౧౫-వ పేజీ చూడండి)



లేదు..." అంటూ రెండడుగులు వేసి "లక్ష్మీ" అని పిలచాడు.

పిల్లలిద్దరూ అప్పుడే స్నేహితులైపోయారు. లక్ష్మి రవీ కూడా వంటగదిలోనుంచి మనిపూసుకు వచ్చారు.

"ఛీ! ఛీ! ఏమిటమ్మా యిది" ధర్మయ్య లక్ష్మిని ఎత్తుక ఒళ్లు దులుపుతున్నాడు.

"ఆ అబ్బాయి" తన చిన్ని వేలుతో రవిని నేరస్తుడుగా ఫిర్యాదు చేసింది.

"అబ్బాయి కాదమ్మా - బావ!" అన్నాడు.

"బావ" చప్పట్లుచరుస్తూ ఉత్సాహంగా నవ్వుతూ అంది లక్ష్మి. ఉన్న భోజనమే నలుగురూ తిన్నారు.

ధర్మయ్య చూపిన సామానులు తీసుకు సాయంత్రం వంట ప్రయత్నానికి శాంతమ్మ ఉపక్రమించింది.

శాంతమ్మకు ధర్మయ్య అంత తొందరగా తన యింట్లో అవకాశం యివ్వడం ఆమెకు చాలా ఆశ్చర్యంగా తోచింది. అయితే ధర్మయ్యమాత్రం మనుష్యుల మొగాలు చూడ్డంతోనే వాళ్ల చిత్తప్రవృత్తిని తెలుసుకోగల శక్తి మొదట్నుంచీ అతనిలో వుంది. కాకుండా శాంతమ్మ పుట్టింటివారూ - ధర్మయ్య ఒకే యింటిపేరు గలవాళ్ళు కావడం, ఆమె చెప్పిన బంధువుల పేర్లవల్ల అంత దగ్గిర గాకపోయినా తనకు శాంతమ్మ దూరపుచుట్టం కావడం జరిగింది.

లక్ష్మి భవిష్యత్తుకోరిన ధర్మయ్యకు, సద్వర్తనంగల శాంతమ్మ చేతులో పెరగడం చాలా సంతుష్టికరమైన సంగతి.

ఆనాటినుంచీ, ధర్మయ్య శాంతమ్మ అన్నాచెల్లెలుగా ఆ యింటిలోనే ఉంటూ, సంతుష్టిగా జీవనోపాధి చేస్తున్నారు.

(ఇంకావుంది)

# ★ మా సుందరమ్మక్క ★

(16-వ పేజీ తరువాయి)

ముఖాన్ని గోడవైపుకు త్రిప్పుకొన్నది. తన విశాల నయనాల్లోనుంచీ కన్నీటి జలపాతాలు క్రిందికి దూకడం నేను చూడలేదని ఆమె ఉద్దేశమేమో!

ఇదే అదను, నీ పథకాన్ని అమల్లో పెట్టవోయ్ అన్నదినా అంతరాత్మ! ప్రారంభించాను. "చూచావా అక్కయ్యా! అతడెంతపని చేశాడో ఈలా అతడెందుకు చేశాడనుకొన్నావ్, నిన్ను సాధించాలని. మానవజాతి చరిత్రలో పురుషుణ్ణి స్త్రీ సాధించిన ఘట్టాలున్నాయిగానీ, స్త్రీని పురుషుడు సాధించిన ఘట్టాలు ఇంతవరకూ లేవు, ఇక వుండబోవు. నువ్వు కొంచెం గుండె నిబ్బరంచేసుకొని మీ పుట్టింటికి వెళ్లిపో? అతడు తనంతటతానే అక్కడికి వచ్చి నిన్ను రమ్మని వేడుకోకపోతే నా పేరు మారుపేరు పెట్టు" అన్నాను. నామాటలు విన్నంత సేపూ విని ఆమె "అక్కడికి నేనొక్కదాన్నే ఏ ముఖం పెట్టుకొని వెళ్లను తమ్ముడూ? నేనెప్పుడూ ఆలా వెళ్లిందిలేదు, ఇప్పుడసలే పోలేను" అన్నది-గద్గదమైన కంఠంతో. నాహితబోధ మహాబధిరునికి శంఖారావంలా ఆమెదగ్గర వమ్మైపోగానే, "ఛత్! ఈ ఆడ మొగుళ్ళ వ్యవహారాల్లో జోక్యం కలుగజేసుకోవడం మన పొరబాటు. వీళ్లేం మనం చెబితే వినేవాళ్లా?" అనుకొని "సరే, నేను వస్తా నక్కయ్యా!" అని అక్కడినుంచీ బిరబిరా వచ్చేశాను.

ఆరోజు సాయంత్రం సూర్యుని స్వర్ణ కాంతులు మాఇంటి అరుగుమీద పడుతుంటే వెచ్చగా వుంటుందని అక్కడ కూచొని చదువుకుంటున్నా. అనసూయ స్కూలునుంచీ పరుగెత్తుకుంటూ వస్తున్నది. దాని గస, బుస చూచి "ఏమిటే నీ రభస?" అన్నాను. అది తన బ్యాగులోనుంచీ నాలుగైదు కొత్త రిబ్బన్లు, రెండుమూడు రబ్బరు బెలూన్లు పైకి తీసి "చూచావా బావా! మానాన్న కొని ఇచ్చాడు" అన్నది. "ఎక్కడున్నాడే మీ నాన్న?" అన్నాను ఆశ్చర్యంగా. అది నా ప్రశ్నకు బదులు చెప్పకుండా "ఇవ్వేనా? ఇంకా ఎన్నో తీసిచ్చాడు. ఎన్ని గులాబీ పూలను కొన్నాడో? ఒక్కొక్కటీ ఇంతింత పెద్దది" అంటూ తుర్రున వాళ్లింట్లోకి పారిపోయింది. నేను దానివెంట పడ్డాను. సుందరమ్మక్క రిబ్బన్లను, బెలూన్లను, రోజాపువ్వుల్ని చూచి విస్తుపోయినా, నే నక్కడ ఉండడం మూలాన కూతురితో మాట్లాడలేకపోతోంది. అందువల్ల నేనే కలగజేసుకొని అనసూయను 'అసలు కథేమిటే' అని అడిగాను.

అనసూయ స్కూలునుంచీ వస్తుండగా టౌన్‌హాలుముందర వేపచెట్టుక్రింద నిలుచొని వుండి మోహనరావు దాన్ని పిలచి, వరుసగా అది కోరిన వస్తువులు కొనిచ్చి తనంతకు తానే రోజాపువ్వుల్ని కూడా తీసి బ్యాగ్‌లో పోశాడట. తరువాత నేమో అనసూయ "రా నాన్నా! అమ్మ నీకోసం బెంగపెట్టుకొంది" అని పిలవగా అతడు "అమ్మో! మీ అమ్మంటే సామాన్యమైందనుకొన్నావా? కొట్లాడి నన్ను ఇంట్లోనుంచీ తరిమేసింది గదా! ఇక నేను ఏముఖం పెట్టుకొని ఆ ఇంటికి రాను? నేను ఒక మంచి బంగళాకొని అందులో వుండబోతున్నాను. నువ్వు నాతో కూడా వుంటావా? మీ అమ్మదగ్గరే వుంటావా!" అని అడిగాడట! "అమ్మైతే ఏమీ కొనివ్వదు. నేను నీదగ్గర్నే వుంటాను నాన్నా" అన్నదట అనసూయ! "సరే, ఇప్పటికి నువ్వు వెళ్ళిపో. బంగళా కొనగానే నా వెంట వచ్చేద్దువు గాని" అని మోహనరావు పెద్దబజారులోబడి ఎక్కడికో వెళ్ళిపోయాడట.

ఈ కథనాన్ని వినిపించిన అనసూయతో "ఆ తండ్రికి తగిన కూతురివేలే నువ్వు" అని సుందరమ్మక్కవైపు చూచాను. ఆమె రోజాపువ్వుల్ని ఒక్కొక్కటిగా తీసి వారగా పెడుతున్నది. ఆమె నేదైనా మాట్లాడించా లనుకొని "ఎన్ని పువ్వులున్నా యక్కయ్యా?" అన్నాను. ఆమె పువ్వు లన్నింటినీ ఒక కుప్పగా పెట్టి టకీమని సమాధానం చెప్పింది "ఇరవై తొమ్మిదీ" అని!

పేషన్లు ముదిరిపోయిన ఈ కాలంలో ఆడవాళ్ళు తల్లో ఒకటి రెండు గులాబీలకంటే ఎక్కువ పెట్టుకోరుగదా, ఈ ప్రబుద్ధుడు ఎందుకని ఇన్ని పూలుతీసి పంపాడో అని నేను విస్తుపోతూ ఈజీ చేర్లో వాలిపోయాను. ఐదు నిమిషాలు మౌనంతో గడచిపోయినతరువాత సుందరమ్మక్క "ఈదినం నాపుట్టిన రోజు తమ్ముడూ" అన్నది మెల్లగా. నేను లేచి నిటారుగా కూచొని "ఎన్నో ఏడు పెట్టిందేమిటి?" అని అడిగాను. "నిన్నటితో ఇరవై ఎనిమిది పూర్తై ఈరోజు ఇరవైతొమ్మిదో ఏడు ప్రారంభమైంది" అన్నదామె!

* * *

కాకినాడలో మా దగ్గర బంధువుల ఇంట్లో పెళ్లయితే దానికి వెళ్లి పదిరోజుల తర్వాత ఇంటికి తిరిగి వచ్చాము నేనూ, మా అమ్మ. వచ్చేసరికి పక్కింట్లో ఎవరో కొత్త వాళ్లు కాపురమున్నారు! మోహనరావుగారి కుటుంబం ఏమైపోయిందని ఇరుగుపొరుగువాళ్ళని విచారించాను. ఐదారు రోజుల క్రితం ఒక జట్కా వచ్చి ఆ ఇంటి ముందర నిలవగా సుందరమ్మక్క అనసూయతో సహా అందులో వెళ్ళిపోయిందట! మళ్ళీ మోహనరావు వచ్చి ఒకలారీనిండుకు సామాన్లు భర్తీచేసుకొని ఇంటిని ఖాళీచేసి వెళ్లిపోతూ ఎవరో అడగ్గా తాను

# ★ మా సుందరమ్మక్క ★

గాంధీ రోడ్డులో ఒక కొత్తఇంటినికొన్నట్టు అందులో కాపుర ముండబోతున్నట్టు చెప్పాడట.

ఆరోజు సాయంత్రం మోహనరావు మా యింటికి వచ్చి "ఒకసారి మా ఇంటికి వస్తావుట్రా? ఊరినుంచీ రాగానే నిన్ను మీ అక్క పిలుచుక రమ్మంది" అన్నాడు. "రానుపో" అన్నాను కోపంగా! ఇక్కడ నాకు కోపం రావలసిన ప్రమేయ మేమిటో స్పష్టంగా నాకే తెలియలేదు! మోహనరావు నవ్వి "మేము మీ ప్రక్క ఇంట్లో నుంచీ వెళ్లిపోయినందుకు నీకు కోపంగా వుందా? ఐతే ఆక్షేపాన్ని నువ్వు చూపవలసింది నామీద కాదు, మీ అక్కమీద. ఈ ఇంటిని ఖాళీ చేయడానికి, ఆ ఇంటిని కొనడానికి అదే కారణం" అన్నాడు. "కొంచెం వివరించి చెప్పకూడదా! మీ కలహాలకు మూలకారణమేమిటో నాకు తల కొట్టుకొన్నా తెలియడంలేదు" అని బ్రతిమాలుకొన్నాను.

దాదాపు పదేనిమిదేండ్లనుంచీ సుందరమ్మక్క ఒక ఇంటిని కొనాలని మోహనరావుతో పోరుతోందట. ప్రతి నెలా ముప్ఫైరూపాయలవంతున సంవత్సరానికి మూడువందల అరవైరూపాయలు అద్దెచెల్లించడంకన్నా ఒక్కసారిగా పదేనిమిదివేల రూపాయలతో ఒక ఇల్లు కొనేస్తే ఆడబ్బు ఆదా కావటమేగాక, ఇల్లు స్థిరాస్తిగా మిగిలిపోతుందని ఆమె వాదనట. ఐతే ఒక్కసారిగా అంత పెద్దమొత్తం ఎక్కడినుంచీ తేను అని మోహనరావు కొంతకాలం ఊరుకోగా అతని పిత్రార్జితమైన భూమిలో కొంతకు కొంత తెగనమ్మైనా ఇంటిని కొనవలసిందేనని సుందరమ్మక్క పట్టుబట్టిందట. ఆభూమి అనేది ఉన్నదే తప్ప, అది మెట్టకావడంవల్లా వర్షాలు శూన్యమై అందునుంచీ ఒక్కదమ్మిడీ ఆదాయమైనా రాకపోవడంవల్లా ఆమె వాదన సబబే అనిపించినా మోహనరావుకు తన తాత ముత్తాతలు సంపాదించిన ఆస్తిని అమ్మడానికి ఇష్టం ఉండేదికాదట. "మగవాళ్ళకు ఇష్టమైనా, అయిష్టమైనా కడకు ఆడవాళ్ళ పంతమే గదా నెరవేరేది" అంటూ ముగించాడు మోహనరావు.

"ఇంతకూ నువ్వు ఆనాటి రాత్రి ఇంట్లో నుంచీ ఎందుకు వెళ్లిపోయావో తప్ప మిగతా విషయాలన్నీ చెప్పావు" అన్నాను. "వెళ్ళిపోవడానికి ప్రత్యేకమైన కారణం వున్నది. ఇంటిని కొనడమా, కొనకపోవడమా అన్న విషయంపై మాటలు పెరిగి నేను తింటూవున్న అన్నంకూడా విడిచి పెట్టేసి వీధిఅరుగుమీన పడుకొన్నాను. నువ్వు నన్ను మాట్లాడించినప్పుడు కూడా నే నింట్లోనుంచీ వెళ్లిపోదలచుకోలేదు. అర్ధరాత్రి వరకూ అక్కడే పడుకొన్నా. మీ అక్కయ్య లోపలికిరమ్మని పిలిచిందికాదు. సరే, ఇక ఇంటిని కొనేదాకా ఈ ఇంటి గుమ్మమైనా తొక్కకూడదని వెళ్ళిపోయాను" అన్నాడతడు.

"అబ్బో! మా సుందరమ్మక్క పైకి అమాయకురాలిలాగే వున్నా, నిజానికి మహా ఘటికురాలల్లే వుందే బావా!" అన్నాను. "ఆ విషయం నీకిప్పటికైనా తెలిసినందుకు సంతోషం. 'ఒక్కొక్కతరి జవరాండ్రు కటారి కత్తులౌ' గదా బాబూ" అన్నాడు మా మోహనరావు బావ! ★

(౧౨-వ పేజీ తరువాయి)

పోయేటప్పటికి గగనమైంది. ఎలాగైతే నేం వచ్చి చెడి కిటికీ దగ్గరకు చేరి టిక్కెట్టడిగేసరికి, వాడు "ఆ అణా మంచిది కా"దని డబ్బులు నావైపుకు నెట్టేసి మిగిలినవాళ్లకు టిక్కెట్లు యిచ్చేస్తున్నాడు.

'దేవుడా' అనుకొంటూ బయటకు వచ్చి, ముసలమ్మతో ఈవిషయం చెప్పేసరికి, ఆమె నోరు యింత చేసికొని, "నానలు నొక్కుకొంటూ బలే వాడవే! ఏదో మంచివాడవని నిన్ను అడిగితే ఎక్కడిదో చెల్లని అణా తీసుకొచ్చి-ముసలిముండను కదా అని-నాకు అంటగట్టుదామనుకొంటున్నావా? నీ అణా నువ్వే తీసుకో, నా టిక్కెట్టు నాకు తెచ్చియ్యి" మంది. నేను నిర్ఘాంతపోయాను. ఈవిడతో యిప్పుడు వాదిస్తూ కూర్చుంటే అవతల బండి తప్పిపోయేలా వుంది. అఘోరిస్తూ జేబు తడుముకొన్నాను. ఒక బేడ బిళ్ళ; ఒక అణాబిళ్ళ వున్నై! 'సరే' బ్రతికామనుకొని మళ్ళా ఆజనంలోకి వెళ్ళి, ఎట్లాగయితే నేం టిక్కెట్టు తెచ్చియిచ్చాను.

ఎంత అనుభవముందోగాని, చూడంగానే "టిక్కెట్టుమీదతొమ్మిదణాలుఅని అచ్చువేసి వుంటే, నువ్వు పదణాలు కాజేస్తివే, మిగిలిన అణా మర్యాదగా యియ్యి" మంది. ఇప్పుడు రేట్లు మారాయని, ఐనా కూడ టిక్కెట్టుమీద పాతరేటే ఉంటుందని, నెత్తిన నోరు పెట్టుకుని లబోదిబో మన్నాను. అప్పటికీ ఆవిడగారి ఆగ్రహం ఆగకపోగా, పక్కనున్న ముగ్గురు పెద్ద మనుష్యులచేత సాక్ష్యం ఇప్పించాను. మొత్తానికి ఆవిడను ఒప్పించేసరికి బ్రహ్మప్రళయమైందంటే నమ్మండి.

అప్పటికి ఆ ముసలమ్మ సణుక్కొంటూ గొణుక్కొంటూ మూట ఏదో చంకను పెట్టుకొని వెళ్ళింది. బయటికివచ్చి చూద్దును గదా, నాసంచి కనిపించలేదు! స్టేషనులో చాలసేపు వెదికాను. వెదుకుతూ వెదుకుతూ వుండగా, ఇందాక ముసలమ్మ చేతికిచ్చినట్టు గుర్తుకొచ్చింది. ప్లాట్‌ఫారంమీదికి పరుగెత్తాను.

అప్పటికే రైలు వెళ్ళి చాలాసేపు అయిందన్నాడు టి. సి.

"అబ్బా! నిజంగా ఇంతసేపు వెదికానా!" అనుకొంటూ, ప్రయాణం తప్పిపోయినందుకూ, నిక్షేపంలాంటి సంచీ, సరుకులూ పోయినందుకూ ఏడుస్తూ యింటి మొఖం పట్టాను.

మంచికిపోయి యీ నా పాపం నెత్తిమీదికి తెచ్చుకొన్నానని మా యింట్లోవాళ్లని ఎలా నమ్మించాలో నాకు యిప్పటికీ తెలియటంలేదు. ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu ChettySt, Madras